## పరిచయం

# వివాహమనునది దేవుని యొక్క నమూన

స్త్రీ మరియు పురుషుడు వివాహము చేసుకొనేటప్పుడు వారు అభినందించబడతారు. వివాహమనేది మానవుల కొరకు దేవుడు కోరుకొనిన స్థితి మరియు అది మానవ జీవితము అందించు ఆశీర్వాదములను కనుగొనగలిగిన స్థితియైయున్నది.

నేడు ప్రజలు అనేక విధాలుగా వివాహమును గౌరవించడంలో విఫలమౌతున్నారు. కొందరు వివాహమును పరిహాసము చేస్తారు మరికొన్ని మతాలవారు వైవాహిక జీవితంకంటే ఒంటరి జీవితము ఆత్మీయంగామేలైనదని బోధించుచున్నారు. అందుచేతనే పూర్తిగా దైవసేవలో నిమగ్నమైనవారు వివాహము చేసుకొనకుండా ఒంటరిగా మిగిలిపోవాలని ఈ మత గుంపులవారు ఆంక్షలు విధించుచున్నారు. బహుశ ప్రసార మాధ్యందార్వ ప్రతికూలముగా చూపించబడుచున్న వివాహమనేది బహుశా ప్రజల యొక్క మేలుకు హానికరమైనదైయుండవచ్చు. ఉదాహరణకు కొన్ని టి.వి. కార్యక్రమాలు వివాహితులను గూర్చినవైవున్నవి. అయితే ఆ కొన్నిటిలో ఎన్ని సంతోషకరమైన వివాహ జంటలను గూర్చినవైయున్నవి? ప్రతికూలముగా చూపబడిన ఈ వివాహ దృశ్యం అనేది నేడు వివాహము చేసుకొనకుండా కలసి జీవిస్తున్న అనే జంటల జీవితాలలో కూడా కనిపిస్తున్నది.

వివాహాన్ని గూర్చిన ప్రతికూలమైన ఈ జ్ఞానానికి, విరుద్ధముగా వివాహము దేవుని యొక్క ఉద్దేశము నమూన చొప్పున ఏర్పరచబడినదని బైబిల్ తెలియజేయుచున్నది. మానవుని యొక్క అనుభవము వివాహము యొక్క ఈ ఆశీర్వాదములను దృఢపరచుచున్నది.

### వివాహము దేవునిచే ప్రవేశపెట్టబడింది

*దేవుడు వివాహమును ఏర్పరచెను.* ఆయనే మొట్టమొదటి "వివాహ కార్యక్రమాన్ని" నిర్వహించాడు. ఆదికాండము 1వ అధ్యాయము ప్రకారము దేవుడు సమస్తమును "మంచిగా" సృష్టించాడు (ఆదికాండము 1:4, 10, 12, 18, 21, 25). ఆయన నరుని చేసి "యావత్తు చాలా మంచిదిగా" నుండుట చూచెను (ఆదికాండము 1:31). తరువాత మొట్టమొదటి సారిగా ఆదికాండము 2వ అధ్యాయములో "మంచిది కాదు" అని వర్ణించబడింది: "మరియు దేవుడైన యెహోవా నరుడు ఒంటరిగా నుండుట మంచిది కాదు" (ఆదికాండము 2:18). అందుచేతనే దేవుడు ఆదాము యొక్క ప్రక్కటెముకను తీసి స్త్రీని నిర్మించెను. స్త్రీని నిర్మించి ఆమెను ఆదాముకు అందించటమనేది మొదటి వివాహములో జరిగింది. వివాహమును గూర్చి యేసును అడిగినప్పుడు ఆయన రానున్న అన్ని వివాహ వ్యవస్థలకు ప్రామాణికంగా ఆ ఆది వివాహమును చూపిస్తూ దానిని శాశ్వితమైన ప్రమాణముగా ఏర్పరిచెను (మత్తయి 19:3-9). దేవుడు వివాహాన్ని అంగీకరించాడు. ఎందుకనగా నరుడు ఒంటరిగా ఉండుట మంచిదికాదని దేవుడే స్వయంగా గుర్తించి వివాహన్ని అంగీకరించాడు. అందుచేతనే ఆయన వివాహ వ్యవస్థను ఏర్పాటు చేశాడు. బైబిల్ ఎల్లప్పుడు వివాహమును గూర్చి ఆమోదయోగ్యముగానే మాట్లాడుచున్నది.

*వివాహమనేది బైబిల్ యందంతట కలదు.* పాత నిబంధన గ్రంథము ప్రేమ మరియు వివాహమును గూర్చిన అనేక ప్రత్యేక కథలను కలిగియున్నది. ఉదాహరణకు, యాకోబు మరియు రాహేలు, బోయజు, మరియు రూతు కథలు. పరమగీతములనే ఒక పుస్తకము - ప్రేమ అనే విషయమును దాన్ని యొక్క ప్రధాన విషయముగా కలిగియున్నది.

క్రొత్త నిబంధనలో, ఒక వివాహ కార్యక్రమానికి హాజరగుట ద్వారా వివాహానికి యేసు తన యొక్క ఆమోధమును తెలిపెను (యోహాను 2:1-11). సంఘములో క్రీస్తుకున్న సంబంధములో చూపబడిన వివాహ బంధము యొక్క సౌంధర్యము భార్యాభర్తల మధ్య ఉండవలసినదిగా కోరబడినది (ఎఫెసీయులకు 5:22-33). పరలోకం అనేది "భర్త కొరకు అలంకరించబడిన పెండ్లి కుమార్తెవలె" చిత్రీకరించబడింది (ప్రకటన 21:2). క్రైస్తవులకు పరిస్థితులు ప్రతికూలముగా మరియు కష్టతరముగా ఉన్నప్పటికిని స్త్రీ పురుషులు వివాహము చేసుకొనుట మంచిదని చెప్పుటద్వార (1 కొరింథీయులకు 7:26-28) పౌలు తన ఆమోదాన్ని వ్యక్తపరిచాడు (హెబ్రీయులకు 13:4; NKJV).[1] హెబ్రీ గ్రంథకర్త ప్రత్యేకముగా వివాహమును సమ్మతించెను మరియు బలపరచెను. వాస్తవానికి వివాహమును నిషేదించటం అబద్ధబోధకుల యొక్క స్వభావమని నూతన నిబంధన తెలియజేస్తుంది (1 తిమోతి 4:3).

కాబట్టి ఒక జంట వివాహము చేసుకొన్నప్పుడు వారు దేవుని అంగీకారయోగ్యమైన స్థితిలోనికి ప్రవేశిస్తారు. వాస్తవానికి అనేకులు వివాహము చేసుకొనేదాని భావాన్ని వ్యక్త పరుచుచుండగా వివాహము చేసుకొనకుండా ఒంటరిగా మిగిలిపోవుట కూడా తప్పు అని బోధించుటలేదు. ఎందుకనగా యేసు వివాహము చేసుకొనలేదు. పౌలు కూడ వివాహం చేసుకొనలేదు. అంతేకాక ఇంకా పౌలు కొన్ని ప్రత్యేకమైన పరిస్థితిలో క్రైస్తవులు వివాహము చేసుకొనకుండా కూడా మిగిలిపోవుట మంచిదని వాదించాడు (1 కొరింథీయులకు 7:38). ఒంటరి వారు (అవివాహితులు) కూడ పరలోక రాజ్యంలో తమ స్థానం కలిగియుండిరి.

## మానవ అనుభవము వివాహపు ఆశీర్వాదములను దృఢపరుచుచున్నది

వివాహమనేది మంచిది - ఆశీర్వాదకరమైన స్థితి, మనుష్యుడు నివసించాలని కోరుకొనబడిన సహజ స్థితి అనే వాస్తవాన్నిబట్టి అన్ని జాతుల మరియు సంస్కృతులకు చెందినవారు స్త్రీ మరియు పురుషుని మధ్య ఏదో ఒక రకమైన రూపములో వివాహమును ఆచరించుచున్నారు.[2]

*వివాహమనునది వివాహములో భాగస్వాములైన వారిని ఆశీర్వదించుచున్నది.* సాంఘిక శాస్త్రవేత్తలు వివాహమనేది వివాహ భాగస్వాములకై ఆశీర్వాదములను అందించుచున్నదని సూచించునట్లుగా అనేకమైన ఆలోచింపదగిన ఋజువులను కూడబెట్టిరి. ఉదాహరణకు పరిశోధకులు ఈ క్రింది వాటిని వ్యక్తపరచిరి.

(1) "వివాహితులు మరేయితర ప్రజలకంటెను మరి ఎక్కువగా సంతోషముగా నుండినట్లు అన్నారు."[3]

(2) "వివాహితులైన వారు మంచి మానసిక మరియు శారీరక పరమైన ఆరోగ్యమును కలిగియుండి అవివాహితులైన వారికంటే ఎక్కువ కాలం జీవించుచున్నారు."[4]

(3) "వివాహితులైన వారు దీర్ఘకాలపు వ్యాధులనుండి చాలా తక్కువగా బాధపడినట్లు కనిపించుచున్నారు." మరియు శస్త్ర చికిత్స జరిగిన తరువాత వైద్యశాలలో చనిపోవుట కూడ

అరుదు.[5] "వివాహితులతో పోల్చినట్లయితే మరణాల సంఖ్య అవివాహితులైన పురుషులలో 250% మరియు స్త్రీలలో 50% ఎక్కువ ఉన్నట్లుగా కనిపిస్తుంది."[6]

(4) వివాహమనునది పురుషులను మరింత విజయవంతులను మరియు కుటుంబాలను ఎక్కువగా వర్ధిల్లునట్లు చేయుచున్నది.[7] "అవివాహితులైన పెద్దలకంటే వివాహితులైన వారు ఎక్కువ ఆదాయాన్ని కలిగివున్నారు. మరియు వారు ఎంతకాలమైతే వివాహితులై జీవిస్తారో వారు అంత ఎక్కువగా సంపదను కూడ బెడతారు."[8]

(5) "వివాహితులైనవారు అవివాహితులకంటే కూడా గొప్పగా లైంగిక సంతృప్తిని పొందుచున్నారు."[9]

(6) ప్రపంచంలోనే కొన్ని ప్రదేశాలలో వివాహితులైన వారు న్యాయపరమైన ప్రయోజనాలను కూడా కలిగివున్నారు.[10]

ఎందుకు వివాహితులైనవారు, నియమానుసారంగ, మేలైన జీవితాన్ని కలిగివున్నారు? దీనిపై మనము అనేక కారణాలను సూచించవచ్చు. వివాహితులైన స్త్రీ పురుషులు ఒకరి నొకరు శ్రద్ధగా కనిపెట్టుకొని యుంటారు కాబట్టి వీరు *శారీరకముగా* మంచి స్థితిలో ఉన్నారు. వారు ఒకరిలో ఒకరు తమ సమస్యలను పంచుకొనుచూ, తాము ప్రేమించబడుచున్నామని ఎరిగియుందురు. కాబట్టి వారు *శారీరకముగాను మరియు మానసికంగాను* ఆరోగ్యకరముగా నుందురు. వాస్తవానికి వారు *ఆర్థికముగా* కూడా మంచి స్థితిలోవుందురు ఎందుకనగా ఒంటరిగా జీవించటంవలన అయ్యే ఖర్చుకంటే వారు జంటగా జీవించుటవలన అయ్యే ఖర్చు చాలా తక్కువ. వీరు *సాంఘీకముగా* మంచి ప్రయోజనాలను కలిగివున్నారు. ఎందుకనగా వివాహితులైనవారు తన భార్య లేదా భర్త కనీసం ఒక్క స్నేహితునైనా కలిగియుందురు. మరియు రెండవది, వివాహితులైన వారు చాలా సులువుగా ఇతరులతో స్నేహమును ఏర్పరచుకొనగలరు. వివాహితులైన అధిక జనాభా నివసించు సమాజంలో వివాహితులైన వారు అవివాహితులకంటే కూడా చాలా సహజముగా ఇతరులతో సంబంధాన్ని కలిగియుందురు. చివరిగా, వివాహితులైనవారు క్రైస్తవులైనట్లైయితే, వారు *ఆత్మీయంగా* మరింత బలముగా ఉండవచ్చును. ఎందుకనగా దేవునికొరకు జీవించుటకై వారు ఒకరి నొకరు పురికొల్పుకొనవచ్చును.

చివరిగా, ఈ కారణాలన్ని కూడ ఆదియందు దేవుడు ప్రకటించిన రీతిగా, "నరుడు ఒంటరిగా నుండుట మంచిది కాదనే" ఒక వాస్తవానికి నడిపించాయి.

*వివాహము సమాజమును దీవించును.* వివాహమనేది వివాహితులైన జంటను దీవించుటయే గాక ఒక మొత్తముగా సమాజానికి కూడ అనేక ప్రయోజనాలను చేకూర్చును. బ్రిడ్జ్ మాహార్ అనువాడు యిలా వ్రాసాడు,

> వివాహమనేది గృహమును నివసించుటకు సురక్షితమైన ప్రదేశముగా చేయును, ఎందుకనగా ఇది గృహహింసను మరియు బాల్యహింసను అణచివేయును.
>
> వివాహితులైన తల్లిదండ్రులున్న సమాజము నివసించుటకు క్షేమకరమైన మరియు ఆకర్షణీయమైన ప్రదేశముగా ఉంటుంది. ఎందుకనగా అటువంటి సమాజంలలో యవ్వనస్తుల మధ్య నేరాలు, దురాచారాలు మొదలగునవి చాలా తక్కువగా ఉండవచ్చును.
>
> వివాహమనేది పేదరికానికి మరియు కుంటుబడుటకు విరుగడు.
>
> వివాహితులైన వారు మరి ఎక్కువగా అరోగ్యవంతులై యుందురు మరియు

లాభకరమైన వారిగాను తమ పనిలో నిమగ్నమైన వారిగాను ఉంటూ తమ వ్యాపారమును చేకూర్చుకొందురు.[11]

అంతేకాక తల్లిదండ్రులలో ఎవరో ఒకరిని కలిగియున్న పిల్లలతో పోల్చినట్లైతే వివాహితులైన వారి యొక్క పిల్లలు చాలా తక్కువగా బాల్య హింసకు గురియై అదేవిధముగా వీరు "ఇబ్బందికరమైన ప్రవర్తన అనగా యుక్తవయస్సులోనే లైంగిక కార్యకలాపాలలో పాల్గొనుట, దురాచారాలు, నేరాలు చేయుట, ఆత్మహత్యలు చేసుకొనుటవంటి దుష్టప్రవర్తనలో చాలా తక్కువగా చిక్కుకొనినవారివలె యున్నారు."[12] వారు పాఠశాలలో మంచిగా రాణిస్తు వారి యొక్క ఆర్థిక పరిస్థితులను చక్కగా అనుభవించినవారై యున్నారు.[13] కాబట్టి నీవు వివాహము చేసికొనేటప్పుడు నీవు నీ యొక్క వ్యక్తిగత ప్రయోజనాలు మాత్రమే పొందక నీవు సమాజానికి కూడ మేలు చేయుదువు. అప్పుడు నీవు అభినందించబడుదువు!

## వివాహము యొక్క ఆశీర్వాదములు షరుతులతో కూడినవి

సాధారణముగా, వివాహమనునది వ్యక్తిగతముగా మరియు సమాజమునకు ఆశీర్వాదకరమైయున్నదనేది వాస్తవమైయుండగా, ప్రతి వివాహము దానిలో భాగస్వాములైన వ్యక్తులకు ఆశీర్వాదకరమైనదిగా లేదు.[14] కొన్ని వివాహములు భార్య, భర్తలలో ఒకరికో లేదా ఇద్దరికో హింసకరముగా మారియున్నాయి. ఈ విధమైన వివాహములు సమాజానికి ఆశీర్వాదకరమై యుండుటకు బదులు నేరస్తులను, పేదరికాన్ని మరియు దుఃఖమును ప్రతి ఫలముగా అందించుచున్నాయి. ఇద్దరు వివాహము చేసుకొన్నారనే వాస్తవం, వారు ఎల్లప్పుడు ఆ వివాహబంధానికి కట్టుబడియుంటారని అర్థము కాదు. అమెరికావంటి దేశాలలో దాదాపు సగానికి పైనా వివాహాలు చివరికి విడాకులుగా ముగిస్తున్నాయి.[15] దీనికి అదనముగా విడాకుల ద్వారా విచ్ఛిన్నము కాని ఎన్నో వివాహాలు దుఃఖకరమైన వివాహాలుగా మిగిలిపోయాయి. కొన్ని కథల్లో చెప్పినట్లు వివాహపుజంటలన్ని "ఎల్లప్పుడు సంతోషముగా" కలిసి మెలిసి యుండలేవు.

ఎవరైతే వివాహము చేసుకొనగోరుచున్నారో వారు వివాహము ద్వారా వచ్చు ఆశీర్వాదములు వాటంతట అవే రావని తప్పక గర్తించవలెను. దేవుని యొక్క అనేకమైన ఆశీర్వాదాలు ఏ విధముగానైతే షరతులతో కూడినవిగా యున్నాయో అట్లే అవి కూడా షరతులతో కూడినవి. ఉదాహరణకు, దేవుడు మనలను బహుమతులతో నిండియున్న లోకముతో దీవించాడు. కాని ఆ లోకములో జీవించుటనేది మనకు కావలసిన ఆహారాన్ని కష్టపడి పనిచేసుకొని సంపాదించుకోవాలనే షరతుపై ఆధారపడియున్నది. రక్షణకు ప్రతిగా దేవుడు మనకందించు ఆశీర్వాదములనేవి మన విశ్వాసము మరియు విధేయత వంటి షరతులతో కూడినవి. అదే విధముగా దేవుడు వివాహ వ్యవస్థతో దీవించాడు. కానీ వివాహములోని ఆశీర్వాదములను స్వీకరించి వాటిననుభవించుటకు వివాహ బంధములో చేర్చబడినవారు తప్పక కొన్ని షరతులకు లోబడవలసినవారై యున్నారు.

ఆ షరతులేమిటి? రానున్న పాఠ్య భాగములు ఈ ప్రశ్నకు సమాధానము అందిచుచున్నాయి. ఏదియేమైనప్పటికి ప్రారంభంనుండి ఒక వాస్తవాన్ని తప్పక నొక్కి చెప్పవలసియున్నది: అదేమనగా, ఒక వివాహము ఫలభరితమైన వివాహముగా నుండుటకు భార్య, భర్తలిరువురు తప్పక వివాహ బంధములో కొనసాగవలసినవారై యున్నారు. ఒక

వివాహము సంతోషకరమైన వివాహముగా నుండుటకు ఆ దిశగా భార్య, భర్తలిరువురును ప్రయత్నముచేయవలసినవారై యున్నారు. ప్రయత్నించకుండా విలువైనదానిని దేనిని కూడా సాధించలేనము. మీ యొక్క వివాహము మీరు దానిని గూర్చి కోరుకున్న విధముగా ఉండవచ్చు, ఉండకపోవచ్చు. మీరు ఆ వివాహము విజయవంతమగుటకు పనిచేసినట్లైతే అది విజయవంతమగును అన్న విషయమును గుర్తించుకొనండి.

---

సూచనలు

[1]హెబ్రీయులకు 13:4 మొదటి భాగము యొక్క ప్రత్యామ్నాయ భాషాంతరమేదనగా "వివాహము మరియు పానుపు నిష్కల్మషముగా నుండవలెను" (NRSV). ఈ వాక్యభాగము వ్యాఖ్యకు బదులు ఆజ్ఞవలె యున్నది. అయితే రెండు రకాలైన తర్జుమాలు సాధ్యమగును. [2]దాదాపు అన్ని సంస్కృతులకు చెందినవారు, చరిత్రయంతటిలో ప్రపంచమంతట అందరు ఏదో ఒక విధమైన వివాహ విధానాన్ని అనుసరించుచున్నారు. కాని చాలా స్పష్టముగా చూసినట్టయితే అన్ని సమాజములవారు వివాహమును దేవునిచే నియమించబడినదిగా లేదా నిర్ణయించబడిందిగా చూడలేకపోయిరి. ఉదాహరణకు కొందరు బహు భార్యాత్వమును ఆచరించిరి. కానీ ఏ సంస్కృతి ఏ జాతికి చెందినవారు ఇంతవరకు ఎన్నడును విరుద్ధముగా సజాతి లింగముల మధ్య వివాహమును ఆచరించలేదు. [3]Harry Benson, "The Public Benefits of Marriage: Not Just a 'Selection' Effect" (http://www.2-in-2-1.com/university/publicbenefit/index2.html; Internet; accessed 23 October 2008). యితర మంచి సూచనలు వ్యాసం యొక్క ముగింపలో యివ్వబడింది. [4]Bridget E. Maher, "The Benefits of Marriage," Family Research Council (http:/ /www.frc.org/get.cfm?i=IFO3Jo2&v; Internet; accessed 18 July 2005). Youmasu J. Siewe, "The Beauty and Benefits of Marriage," *Health*, Oklahoma Cooperative Extension Service (http://74.125.95.104 /search?q=cache:vW8nun6P8LkJ:fcs.okstate.edu/health/articles/articlef/The_Beauty_and_Benefits_of_Marriage.htm+Youmasu+J.+Siewe,+"The+Beauty+and+Benefits+of+Marriage," +Health,+Oklahoma+Cooperative+Extension+Service&hl=en&ct=clnk&cd=1&gl=us; Internet; accessed 24 October 2008) and Todd E. Linaman, "Marriage Does Have Its Benefits!" Family Life Facts (http://www.myflr.org/Article.asp?ID=32; Internet; accessed 24 October 2008)లో వివాహానికి ప్రయోజనకరమైన ఎక్కువ సమాచారమును పొందగలరు. [5]Benson. [6]Ibid. [7]Ibid. [8]Maher. [9]Ibid. [10]"అమెరికాలోని వివాహ జంటలకి 1,400 ఆర్డర్‌పై కొన్ని న్యాయపరమైన హక్కులు కల్పించడం జరిగింది" (ఉదాహరణకు "వివాహానికి సంబంధించిన న్యాయపరమైన మరియు, ఆర్థికపరమైన" ప్రయోజనాలు [http:www.religioustolerance.org/mar_bene.htm.; Internet; accessed 29 October 2008న ఏర్పాటుచేయబడింది]). ఈ ఆర్టికల్ 21 రాష్ట్రాలను మరియు సంయుక్త రాష్ట్రాలకు చెందినది ప్రయోజనాలను జాబితా చేసింది.

[11]Maher. [12]Ibid. [13]Ibid. [14]వివాహన్ని గూర్చి సామాజిక పరిశోధకులు ఆయా ప్రాంతాలలో పరిశోధించినదానిని బట్టి సామాజిక శాస్త్రవేత్తలు సమకూర్చిన గణాంకాలు ఆయా దేశాలలోనికి సామాన్య పరిస్థితిని గూర్చి విశదపరుచుచున్నాయితప్ప ఏ ఒక వివాహన్నీ గూర్చి ప్రత్యేకముగా ఏమియూ తెలుపుటలేదు. ఉదాహరణకు ఒక ప్రత్యేకమైన పరిశోధనలో 60% మంది వివాహ జంటలలో కలిసి మాట్లాడినపుడు వివాహము చేసుకొనుటను బట్టి వారు మరి సంతోషముగా నున్నారని చెప్పారు, కాబట్టి వివాహము చేసుకొనినవారు మరి సంతోషముగా నుండినట్లుగా ఆ పరిశోధకులు ముగింపును ఇచ్చిరి. ఏది ఏమైనప్పటికి, ఆ గుణాలను బట్టి ఒక వివాహబంధము సంతోషముగా నున్నారని నిరూపించలేము. 10 మందిలో నలుగురు వివాహము చేసుకొనకపోతే మరి సంతోషముగా ఉండెడివాళ్ళమన్ని చెప్పియుండవచ్చు. [15]అమెరికాలో విడాకులు సంఖ్య దాదాపు 50% ఉన్నట్లు చాలా బహిరంగముగా చెప్పబడింది. కాని *The New York Times* అనే ఒక పత్రికలో ఒక కథనము వాస్తవంగా విడాకుల సంఖ్య 41% కంటే (2001లో) ఎప్పుడు ఎక్కువ లేనట్లుగాను మరియు ఆ సంఖ్య ఈ మధ్య కాలములో తగ్గుముఖమును పట్టినట్లుందని ప్రచురించినది. (Dan Hurley, "Divorce Rate: It's Not as High as You Think," *The New York Times* [19 April 2005]: F7.)

## సంతోషమైన చిరకాల వివాహము

నా భార్య Evelyn నేను పెండ్లి చేసుకొని 58 సంవత్సరాలు అయింది. మా ఉదాహరణ మిమ్ములను ప్రోత్సహిస్తుందని నేను అనుకొంటున్నాను.

మేము కలుసుకొన్నప్పుడు విశ్వాసులైన యేసు అనుచరులమై యుండి ఒకరినొకరు త్వరగానే ప్రేమించుకున్నాము. మేము క్రీస్తునందు పరిపూర్ణులమవుతుండగా మేము ఒకరినొకరు ప్రేమించుకుంటున్నామని మా నమ్మకము. మనము దేవునిని "మొదట ప్రేమించి" నట్టయితే (ప్రకటన 2:4), ఒకరినొకరిపైన ప్రేమ మరింత పరిపూర్ణతను సాధించునని మేము తెలుసుకొన్నాము. మా నైతిక ప్రమాణాలు మరియు ప్రాథమిక జీవిత లక్ష్యాలు ఒకటిగానే ఉన్నాయి. ఒక విజయవంతమైన వివాహము అనగా ఒక సరియైన వ్యక్తిని పంచుకొనుట కంటే సరియైన వ్యక్తిగా ఉండటము.

మన సమస్యలను పరిష్కరించుకొనుటకు విడిపోవుట మరియు విడాకులు అనే ఆలోచన ఎన్నడు చేయకూడదు. "ప్రేమ స్వప్రయోజనాన్ని విచారించుకొనదని" (1 కొరింథీయులకు 13:5) అని పౌలు ఫిలిప్పీయులకు 2:3, 4లో వ్రాసిన ప్రకారము జీవించటానికి సహనము కలిగియుంటిమి:

> కక్షచేతనైనను వృథాతిశయముచేతనైనను ఏమియు చేయక వినయమైన మనస్సుగలవారై యొకనికొకడు తనకంటె యోగ్యుడని యెంచుచు. మీలో ప్రతివాడును తన సొంత కార్యములను మాత్రమేగాక యితరుల కార్యములను కూడ చూడవలెను.

ఇతరుల యొక్క అవసరాలను మీ సొంత అవసరాలకంటే ముందుగా ఉంచుటకు మేము ఇద్దరము ప్రయత్నించాము. స్వార్థమనే అహము వివాహములోని అనేక సమస్యలకు కారణము.

మేము మంచి జట్టును చేశాము. మేము ఇంకనూ మంచి స్నేహితులముగానే ఉన్నాము. మేము ఇద్దరము కలిసియుండి ఆనందిస్తు ప్రతి రోజును సంతోషకరమైనదిగా చేసుకొనుటకు ప్రయత్నిస్తాము. మేము ఒకరినొకరము గౌరవిస్తాము. ఇప్పటికి కూడ మేము కొన్ని విషయాలను అంగీకరించము కాని జ్ఞానము కొరకు ప్రార్థన చేస్తాము (యాకోబు 1:5) మరియు నిశ్శబ్దముగా విషయములను గూర్చి మాట్లాడుకుంటాము.

ఈ పుస్తకములో బోధించబడిన సత్యాలను నమ్ముటకు మరియు ఆదరించుటకు మేము మిమ్ములను ప్రోత్సహించుచున్నాము.

బర్ల్ కర్టిస్

## ఒక విజయవంతమైన వివాహము క్రింద దాగియున్న నియమాలు

నేను నా భార్య కలిసి చిరకాలము మరియు సంతోషకరమైన వివాహ జీవితాన్ని 67 సంవత్సరాలు అనుభవించాము. అయిననూ అది మాకు క్రొత్తగా ఏమి అనిపించుట లేదు. మేము క్రిష్టియన్ కాలేజీలో ఉన్నప్పుడు జూనియర్స్‌గా ఉన్నప్పుడు కలుసుకొని పెండ్లి చేసుకొన్నాము. ఈ పరిచయము మేము ఒకరినొకరము తెలుసుకొనుటకు ఒక అవకాశాన్ని కల్పించింది మరియు మేము ఇద్దరము మేము నిలబడిన క్రైస్తవ నియమాలను గొప్పవిగా అభినందించాము మరియు వాటికి అభిమానులమయ్యాము. మేము కలిసిన నాటినుండి రెండు సంవత్సరాలకు మేము పెండ్లి చేసుకొన్నాము. అయినను మేము ఒకరి యెడల ఒకరికి గల భావాలను మార్చుకొనలేదు కాని దానికి ప్రతిగా మీ మధ్యగల ఒకరికొకరికైన ప్రేమ మరియు గౌరవము ఈ రెండు సంవత్సరములలో పెరిగాయి. మరియు లోతుగా పాతుకొన్ని పోయాయి. మేము మా కుటుంబములోని అత్తమామలయెడల ప్రేమ మరియు గాఢమైన గౌరవాన్ని కలిగియున్నాము.

మేము ఇద్దరము క్రైస్తవులమై ఉండుట మా మధ్య తలెత్తు సమస్యలు కొన్నియైనను వాటిని దేవుని యొక్క నడిపింపుతో పరిష్కరించుకొనుటకు మా క్రైస్తవ్యము మా కెంతో సహకరించింది. నేను కుటుంబ యజమానిగా ఉండి పిల్లలను పెంచుటకు మాక్సి నన్ను అనుమతించి నాకు సహకరించింది. తల్లిగా ఆమె బాధ్యతలను స్వీకరించుటలో కూడ నేనును ఆనందించుచున్నాను. ఇది మాకు ఆశీర్వాదకరముగా ఉన్నది. ఆ విధముగా మా పిల్లలు ఎల్లప్పుడు మమ్ములను ప్రేమిస్తు మరియు గౌరవిస్తూ ఉన్నారు. మరియు ఇది మా పదకొండుమంది మనవళ్ళు మనవరాళ్ళు విషయములో కూడ నిజమని అనుకుంటున్నాము.

మేము జీవించినంత కాలము జీవించునట్లుగా దేవుని కృప మమ్ములను అనుమతించక పోతే మేము ఇద్దరము కలిసి 67 సంవత్సరాలు కలిసి జీవించే అవకాశమును కలిగియుండము. మా యొక్క శాశ్వతమైన మరియు సంతోషకరమైన వివాహాన్ని బట్టి దేవునికే మేము సమస్త ఘనతను చెలించుచున్నాము.

యస్. ఎఫ్. టిమ్మర్‌మ్యాన్